


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 6 జూన్ 2025 పేజీలు 8


## ప్లాస్టిక్ కాలుష్యం అంతం చేద్దాం

### - కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పర్యావరణం,మానవాళి మనుగడకు హాని కలిగించే ప్లాస్టిక్ కాలుష్యంను అంతం చేద్దాం అని జిల్లా కలెక్టర్ వి జయేందిరబోయి అన్నారు. నిత్యజీవితంలో ప్లాస్టిక్ వాడకం నిర్మూలించి పర్యావరణ కాలుష్య నివారణకు ప్రతిఒక్కరూ తమ వంతుగా కృషిచేయాలని ఆమె అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మయూరి పార్క్ వద్ద రహదారి వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించే డ్రైవ్‌లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అధికారులు, విద్యార్థులు మయూరి ఎకో పార్క్ వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేసే కార్యక్రమంలో పాల్గొని ప్లాస్టిక్ వ్యర్థాలు ట్రాక్టర్ లో వేయడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి ఎకోపార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణం దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ సంవత్సరం ప్లాస్టిక్ ను జయిద్దాం అనే థీమ్‌తో ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి మాన ఆరోగ్యంకు చాలా ప్రమాదకరమని, ప్లాస్టిక్ వినియోగం అంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్లాస్టిక్ వాడటం వల్ల చాలా నష్టాలు ఉన్నాయని తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి, ఆహార భద్రతకు ముప్పు కలిగిస్తుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలోకి వెళ్ళడం వల్ల సముద్ర జీవులు మరణిస్తాయి, ఆహార గొలుసులో విష పదార్థాలు చేరతాయని, ప్లాస్టిక్ వస్తువులు కుళ్ళిపోవడానికి చాలా సమయం పడుతుంది, ప్లాస్టిక్ కణాలు మట్టి, నీరు, ఆహారంలోకి చేరి మానవులకు హాని కలిగిస్తాయని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయన్నారు. ఇది నేల యొక్క సారవంతతను తగ్గిస్తుంది, నీటి వనరులను కలుషితం చేస్తుందని పేర్కొన్నారు.

2లో



ప్రతి ఒక్కరూ చెట్టును నాటి

## సమాజంలో మార్పు తీసుకురావాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రతిఅడుగు, ప్రకృతికి మారుపేరుచెట్టు,పర్యావరణ పరిరక్షణలో ప్రజల పాత్ర అనివార్యం, మొక్కలు నాటడం, పెంచడం జీవిత చర్యల్లో భాగం చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అన్నారు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ పురపాలక సంఘం, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన, ఒక మార్పు – అభివృద్ధికి మలుపు – స్వచ్ఛత పై తొలి అడుగు అనే నినాదంతో గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ ను అరికట్టాలన్న ప్రధాన థీమ్‌తో నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక మార్పు – అభివృద్ధికి మలుపు – స్వచ్ఛత పై తొలి అడుగు ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నమని, చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయని అన్నారు. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయికి వస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి

మిగతా 2లో

## నిర్మాణాలను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అల్వాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను ,క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం నిధులు అందిస్తున్నందున లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా ఆదేశించారు. తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు .ఇళ్ల నిర్మాణం 400 నుంచి 600 చ.అ.లోపు నాణ్యతతో,తక్కువ వ్యయంతో పూర్తి చేయాలనీ, లబ్ధిదారులకు సరళమైన డిజైన్, నిర్మించాలన్నారు. ప్రజలు మట్టి సమస్యను ప్రస్తావించిన నేపథ్యంలో, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి అవసరమైన కేవలం మట్టిని స్వంత భూమిలో నుంచి తవ్వించుకోవడానికి ఎవరికెవరికీ మట్టి అవసరమో వారి జాబితాను తహసీల్దార్‌కు సమర్పించాలని, వాటికి సంబంధించిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో 32 బేస్‌మెంట్ దశలో,

మిగతా 2లో

భూభారతి రెవెన్యూ సదస్సులను

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- రేషన్ దుకాణాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలి
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ సొంత ఇంటి కలను సకారం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లాకలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రజలను సూచించారు. రెవెన్యూ సదస్సులలో భాగంగా గురు వారం పెబ్బేరు మండలంలోని రంగాపూర్, శ్రీరంగాపూర్ మండ లంలోని నాగసానిపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు లను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీగ్రామానికి వచ్చారని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకే గ్రామంలో ఉంటారు కాబట్టి ప్రజలు తమ భూ సమస్యలు ఏమున్నా నిర్ణిత ప్రొఫార్మలో పూరించి అధికారులకు ఇవ్వాలని సూచించారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. సాదా బైనామ పై వివరిస్తూ 2020 సంవత్సరంలో ఆన్లైన్‌ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని ఇప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, మిగిలిన సాదా బైనామా దరఖాస్తుల విషయంలో కోర్టు నుండి సూచనలు వచ్చాక పరిశీలించడం జరుగుతుందన్నారు. పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్ వంటి సమస్యలు నోటీసులు జారిచేసి పంచనామ అనంతరం పరిష్కరిస్తారని తెలిపారు. భూసమస్యలపై దరఖాస్తు నింపడానికి ఇబ్బంది ఉన్న వారికి సహాయం చేసేందుకు జూనియర్ అసిస్టెంట్ లను పెట్టడం జరిగిందని, వారి సహకారం పొందాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు చేసుకొని భూ తగాదాలు, సమస్యలు పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలను సూచించారు. షెడ్యూలు ప్రకారం గ్రామాల్లో



నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చౌక ధర దుకాణాల్లో రికార్డులు సరిగ్గా నిర్వహించాలి. ప్రతి చౌక ధర దుకాణంలో బియ్యం నిల్వలు, లబ్ధిదారులకు ఇచ్చిన బియ్యం తదితర రికార్డులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం శ్రీరంగాపూర్ మండలంలోని నాగసాని పల్లి గ్రామంలోని చౌక ధర దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించిన కలెక్టర్ నిర్వహణ సరిగ్గా చేయాలని, రోజువారీగా రికార్డులు నవీకరణ చేయాలని ఆదేశించారు.

మిగతా 2లో

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** నియోజకవర్గం లోని గట్టు మండల పరిధిలోని ఆరగిద్ద గ్రామం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు నాటుదాం. పర్యావరణాన్ని కాపాడుదాం. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు రామకృష్ణ రెడ్డి, చంద్రశేఖర్ రాజప్ప గౌడ్ హనుమంత్ రెడ్డి, సంతోష్, కృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాను నియంత్రించి గోవదను అరికట్టాలి : హిందూ వాహిని



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ కేంద్రం లోని పోలీస్ స్టేషన్లో గురువారం హిందు వాహిని,అమరేశ్వర దేవాలయ కమిటీ, వివేకానంద యూత్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువ ఆవులను, ఆరోగ్యకరంగా ఉన్న ఎద్దులు, దున్నలు, గేదేలు దూడలను, కబేలాలకు తరలిస్తూ వాటిని వధిస్తున్నారని మరియు అమ్రాబాద్ టౌన్లో మండలంలో ఆవులను వధించడానికి కుట్రలు జరుగుతున్నాయని, కావున పోలీస్ శాఖ వారు అప్రమత్తంగా ఉండి ఈ ప్రాంత అరుదైన తూర్పు పోడ జాతిఆవులను కాపాడే విధంగా హిందువుల ఆరాధ్య దైవమైనటువంటి ఆవులను కాపాడి హిందూ మనోభావాలకు ఇబ్బంది కలగకుండా చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ అమరేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి నాగరాజు, వివేకానంద యూత్ అధ్యక్షులు నోముల పరమేష్ గౌడ్, హిందూ వాహిని అధ్యక్షులు నోముల శంకర్ గౌడ్, మొగిలి గణేష్, నోముల అక్షిత్ గౌడ్,ఏలిజాల రాఖి, ఎలిజాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రైజ్ మనీ : మల్లపు శ్రీనివాసులు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** పదవ తరగతిలో 500 మార్కులు సాధించి ప్రతిభ చాటిన విద్యార్థినిలకు అచ్చంపేట పెరిక సంఘం తరఫున కృష్ణవేణి జూనియర్ కాలేజ్ హైదరాబాద్ వారి తరఫున విద్యార్థులను సన్మానించి 500 రూపాయల ప్రైజ్ మనీ అందించారు. (పురగిరి క్షత్రియ) పెరిక సంఘం అధ్యక్షులు నల్లపు శ్రీనివా సులు , ప్రధాన బల్దూరి శ్రీనివాసులు కోశాధికారి, పోగల సుధీర్, గోర్ల నరసింహ, వెత్యం శ్రీనివాసులు, ఆకుల వెంకటేష్, బొబ్బిలి శ్రీనివాసులు, ఇంగిరేకుల నవీన్ వలిశెట్టి రమేష్ గోపి. మరియు ఆ సంఘం పెద్దలు మరియు కృష్ణవేణి జూనియర్ కళాశాల ఏవో పిబి హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**గండీడ్ మేజర్ న్యూస్:** రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో మల్లికార్జున్ రావు తెలిపారు. గురువారం కొండాపూర్, సాలార్నగర్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మోహన్ నాయక్, ఆంజనేయులు గౌడ్, దస్తయ్య, తిరుపతయ్య,ఆర్ఐ యాసీన్, రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ బండల శ్రీసోమేశ్వర స్వామి, శ్రీచౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని గద్వాల మండలం పరిధిలోని లత్తిపురం గ్రామంలోని బండల సోమేశ్వర స్వామి మరియు శ్రీ చౌడేశ్వరిదేవి ప్రారంభోత్సవ, దేవాలయం ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవము కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహెూత్సవము, ధ్వజస్తంభంని ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకోవడం జరిగినది. ఎమ్మెల్యేకి గ్రామస్తులు, నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలి దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్ప బడుతుంది గ్రామం లో అందరూ కలిసి మెలిసి ఉండాలని దేవాలయ అభివృద్ధి కోసం ఏ విధంగా పాటుపడు తున్నారో. అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఐక్యతతో ఆ దైవ అనుగ్రహంతో గ్రామం అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని తెలిపారు. రైతులు అభివృద్ధి చెందాలి పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలని. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ జడ్పీ వైస్ ఛైర్పర్సన్ సరోజమ్మ రమేష్ నాయుడు, మాజీజెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు సత్య రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, రాజా రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కను నాటి పర్యావరణాన్నీ కాపాడాలి

### - అమ్మ పేరు మీద - ఒక మొక్క - బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు టి రామాంజనేయులు



**గద్వాల మేజర్ న్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం మరియు పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ సూచన మేరకు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా మాకే నామ్ పర్ -ఏక్ పేడ్, అమ్మ పేరు మీద - ఒక మొక్క గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో ఈ కార్యక్రమం కన్వీనర్ రవికుమార్ ఎక్బోటే ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఈ మొక్కలు నాటే కార్యక్రమం ఆగస్టు 15 తారీకు వరకు మీ పరిధిలలో మొక్కలు నాటాలని జిల్లా అధ్యక్షుడు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం జీవన ప్రమాణ రేటు స్వచ్ఛమైన మానవుని యొక్క మనుగడ పెరుగుతుంది ప్రతి పౌరుడు కనీసం 3మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉన్నదని చెట్లు ఉండడం వల్ల వాతావరణం మంచి గాలి నీరు వాతావరణం ఆరోగ్యం ఇలా ఎన్నో మంచి ఉపయోగాలు ఉన్నాయి చెట్లు ఉండడం వల్ల కార్బన్డయాక్సైడ్ ను చెట్లు పీలుస్తూ మనకు అంటే మానవులకు కావలసిన మంచి ఆక్సిజన్ ఇచ్చే గుణం స్వభావం ఒక చెట్లకు మాత్రమే ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అక్కల రమాదేవి ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవా దాస్, బిజెపి సీనియర్ నాయకులు శ్యామ్ రావ్, డిల్లవాల కృష్ణ, దబ్బిలేటి నరసింహ,మోహన్ రెడ్డి ,నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి

### - అఖిల పక్ష పార్టీలు ప్రజా సంఘాలు



**గద్వాల మేజర్ న్యూస్:** రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని గద్వాల రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వం తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని 12 గ్రామాల రైతులు గత తొమ్మిది నెలలుగా శాంతియుతంగా వివిధ రూపాలలో ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. జనవరి నెలలో రైతుల నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంగా ప్రభుత్వం తరఫున మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్ పరిశ్రమను రద్దు చేస్తామని రైతులకు హామీ కూడా ఇచ్చారని అన్నారు. కానీ రైతుకు వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉండగా అర్ధరాత్రి కంపెనీ యాజమాన్యం జెసిబిలు కంట్టైనర్ల సహాయంతో కూలీలను తీసుకువచ్చి ఏకపక్షంగా నిర్మాణానికి పనులు చేపట్టారని 20 మందికి పైగా బౌన్సర్లను ప్రైవేటు వ్యక్తులను తీసుకొచ్చి నియంతృత్వంతో పరిశ్రమ పనులను వేగవంతం చేస్తున్నారని, శాంతియుతంగా నిరసన చేపట్టాడానికి వచ్చిన రైతులపై భౌతిక దాడులకు పాల్పడుతూ అసభ్య పదా జాలంతో దూషించారని, రైతులపై దాడులు చేయడమే కాకుండా అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపారని అఖిలపక్ష సామాజిక ప్రజాసంఘాల రాజకీయ పార్టీల నాయకులని బలవంతంగా నిర్బంధంలోకి తీసుకున్నారని, కావున ప్రజాభిప్రాయానికి విరుద్ధమైన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణా అనుమతులు రద్దు చేసి రైతులపై దాడులకు పాల్పడ్డ కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి రైతులపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు వెంకటస్వామి కుర్వా పల్లయ్య వాల్మీకి సింగరాజు మద్దిలేటి సుభాన్ టవర్ మబ్బుల్ ఆంజనేయులు జమ్మిచెడు కార్తీక్ బీరెల్లి దానయ్య నాగన్న ఉప్పేర్ నరసింహ శ్యాం ప్రసాద్ భాస్కర్ జోషి మాణిక్యం రవి విజయ్ రాజు నగేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటి నిర్మాణానికి మార్కౌట్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో మణెమ్మ అనే మహిళ లబ్ధిదారుకు మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ ను గురువారం అందజేసారు. మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తో కలిసి మార్కౌట్ వేసి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పురపాలిక వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, కౌన్సిలర్ ఉమా శంకర్ గౌడ్,నాయకులు కోనేటి నరసింహులు, రా%శీ%మ్మోహన్, వెంకటేష్, జీనురాల సత్యం, బాలు తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్‌లో జోరుగా వడ్డీ దందా?

## - అబ్బో 15 నుండి 20 రూపాయల వడ్డీ నా?
## - వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి?




**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో విచ్చలవిడిగా రోజువారి (ఫైనాన్సు) వడ్డీ వ్యాపారులు వీరికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మండల కేంద్రంలోని ప్రతిరోజు లక్షల్లో వడ్డీ వ్యాపారం చేస్తున్నట్లు బలంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిరుపేదలైన వారికి వడ్డీకి ఇచ్చి నూటికి పది నుంచి 20 రూపాయల వడ్డీలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. నిరుపేదలైన టువంటి ప్రజలను ఆసరా చేసుకుని వారి నుండి తాకట్టు పాస్ బుక్కులు, పుస్తల తాళ్లు బంగారం ఎన్నో రకాలుగా తాకట్టు పెట్టుకొని వాళ్ళను వడ్డీ పేరుతో వేధిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో మల్దకల్ మండల కేంద్రంలో ఓ వ్యాపార వేత 23 లక్షలు తీసుకొని పరారు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. వడ్డీ వ్యాపారుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. వెంటనే సంబంధిత అధికారులు వీరుపై నిఘా పెట్టి కట్టిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో వడ్డీ వ్యాపారం బందు చేసే వరకు సూర్య నేటి దిన పత్రిక లో కథనాలు ప్రచురిస్తూనే ఉంటుంది. మరో సంచికతో మీ ముందుకు..

# ఇందిరమ్మ ఇల్లు స్టార్ట్ చేయని లబ్ధిదారులతో సమావేశం నిర్వహించిన ఎంపిడిఓ



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని అప్పాయి పల్లి గ్రామపం చాయతీలో ఇందిరమ్మ ఇల్లు స్టార్ట్‌చేయనటువంటి లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించిన ఎంపీడీవో రాఘవ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు స్టార్ట్ చేయనటువంటి లబ్ధిదారులు ఎందుకు స్టార్ట్ చేయలేదో గల కారణాలను అడిగి తెలుసుకున్నామని కొంతమంది లబ్ధిదారులను మోటివేట్ చేసి మార్కౌట్ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణానికి సంబంధించిన టువంటి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రవీంద్రబాబు పంచాయతీ కార్యదర్శి నర్మద క్షేత్ర సహాయకుడు రమేష్ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెబ్బేరు అధ్యాపకులు ఇంటర్ అడ్మిషన్ల కోసం ఇంటింటి ప్రచారం

## - పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి



**వనపర్తిటౌన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ అధ్యాపకులు వెంకటాపురం గ్రామంలో ఈరోజు విద్యార్థుల అడ్మిషన్ల గురించి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. భవిష్యత్తు మీది ఆ భవిష్యత్తుకు... భరోసా మాది అంటూ పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం పదవ తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన కల్పిస్తూ, మా కళాశాలలో నాలుగు గ్రూపులు ఉన్నాయని అవి ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం లో ఎంపీసీ, బైపీసీ, సిఇసి, హెచ్ ఇ సి, గ్రూపులు కలవని మీకు నచ్చిన కోర్సులో చేరి మీ ఉజ్వల భవిష్యత్తుకు మేము మీకు తోడుగా ఉంటామంటూ చెబుతూ విద్యార్థులను తమ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా కళాశాల ఆవశ్యకతను తెలియజేస్తూ అడ్మిషన్లు ఆన్లైన్ ద్వారా తీసుకోవడం జరిగింది. మా కళాశాలలో చాలా రకాల సౌకర్యాలు కలవని తెలియజేస్తూ, ఫ్రీ పుస్తకాలు, అడ్మిషన్ ఫీజులు లేవు, అనుభవ జ్ఞాన అధ్యాపకులు కలరని, విశాలమైన తరగతులు, గర్ల్స్ మరియు బాయ్స్ కు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా మంచి టాయిలెట్స్ కలవని, కళాశాల చెట్ల మధ్యలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కళాశాల ఉందని తెలియజేస్తూ విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు అధ్యాపకులు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సి కృష్ణయ్య , జ్ఞానేశ్వర్ రెడ్డి జాకీ హుస్సేన్ ,ఈశ్వర్ పాల్గొనడం జరిగింది.

# చరిత్రలో ఎన్నడు లేనంతగా విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఏర్పాటు

- రూ.166 కోట్లతో జడ్చర్ల నియోజకవర్గానికి విద్యుత్ వెలుగు జిలుగులు
- రూ.66.50 కోట్లతో మంజూరైన 21 కొత్త 33 కేవీ సబ్ స్టేషన్లు
- నేడు 17 సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** చరిత్ర లో ఎన్నడూ లేనన్ని విద్యుత్ సబ్ స్టేషన్ లను నియోజక వర్గానికి మంజూరు చేయించి నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గానికి 21 కొత్త 33/11 కేవీ సబ్ స్టేషన్లు, మరో 132/33 కేవీ సబ్ స్టేషన్ ను కూడా మంజూరు అయ్యిందని అన్నారు. నేడు విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ల నిర్మాణాలతో మరో ఇరవై ఏళ్ల పాటు జడ్చర్ల నియోజకవర్గంలో విద్యుత్ కష్టాలు ఉండవని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మొదలుకొని 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగేవరకూ కూడా జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 35 సబ్ స్టేషన్లు ఉండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రూ.66.50 కోట్లతో 21 కొత్త 33/11 కేవీ సబ్ స్టేషన్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. 21 కొత్త సబ్ స్టేషన్లలో ఐదు సబ్ స్టేషన్లకు గతంలో తాను శంకుస్థాపన చేయగా వాటికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రస్తుతం నవాబుపేట మండలంలోని రుద్రారం, కొండాపూర్, చౌడూర్, జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్, గొల్లపల్లి, ఆలూరు, పెద్దపల్లి, నక్కలబండ తాండ జడ్చర్ల పట్టణంలోని గంగాపురం రోడ్డు, క్లబ్ రోడ్డు, మిడ్జిల్ మండలంలోని రాణిపేట్, మున్ననూరు, సింగందొడ్డి, బాలానగర్ మండలంలోని చిన్నరేవల్లి, రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి, ఉర్కొండ మండలంలోని ఉర్కొండపేటలలో మంజూరైన 16 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు. ఈ 16 కొత్త 33కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణంతోపాటుగా నవాబుపేటలో రూ.42 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న 132 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి కూడా శుక్రవారం భట్టి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. ఇప్పటి వరకూ జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం మూడు 132 కేవీ సబ్ స్టేషన్లు ఉండగా వాటిలో పోలేపల్లిలో ఉన్న 132 కేవీ సబ్ స్టేషన్ పూర్తిగా సెజ్‌లోని ఫార్మాకంపెనీలకోసమే ఉపయోగించబడుతోందన్నారు. నవాబుపేటలో నిర్మించనున్న 132 కేవీ సబ్ స్టేషన్ తో నవాబుపేటతో పాటుగా రాజాపూర్, బాలానగర్ మండలాల్లోనూ విద్యుత్ సరఫరా మెరుగవుతుందని వెల్లడించారు. ఈ విధంగా రూ.100 కోట్లకు పైబడి నిధులతో రూపు దిద్దుకోనున్న 17 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఒకేసారి ఒకేచోట శంకుస్థాపన చేయడం చారిత్రాత్మకమని అన్నారు. కాగా కొత్తగా మంజూరైన 21 సబ్ స్టేషన్లు, ఒక 132 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణంతో మరో ఇరవై ఏళ్లపాటు జడ్చర్ల విద్యుత్ అవసరాలు తీరిపోతాయని అభిప్రాయపడ్డారు. 37 వేల కుటుంబాలకు గృహజ్యోతి: కాగా జడ్చర్ల నియోజకవర్గంలోని 37,557 పేద కుటుంబాలకు గృహజ్యోతి పథకాన్ని వర్తింపజేయడం జరిగిందని, దీని కోసం ప్రభుత్వం రూ.12.06 కోట్లను కేటాయించిందని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. అలాగే 3137 వ్యవసాయ విద్యుత్ సర్వీసుల కోసం రూ.19.45 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.6.26 కోట్లతో 951 ట్రాన్స్ఫార్మర్లను స్ట్రెంతనింగ్ చేయడం జరిగిందని చెప్పారు. విద్యుత్ సరఫరాను మెరుగుపర్చడంలో భాగంగానే రూ.12.29 కోట్లతో 8 పవర్ ట్రాన్స్ఫార్మర్లను 33 కేవీ సబ్ స్టేషన్లలో ఏర్పాటు చేయడం జరిగిందని, రూ.5.27 కోట్లతో 33 కేవీ, 11కేవీ ఎల్టీ లైన్లను మెరుగుపర్చడం జరిగిందని తెలిపారు. ఈ విధంగా తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే జడ్చర్ల నియోజకవర్గంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం మొత్తం రూ.166.97 కోట్లను కేటాయించడం జరిగిందని వివరించారు. జడ్చర్ల ప్రాంతంలోని విద్యుత్ సమస్యలు తీర్చడానికి అడిగిన వెంటనే తమకు సబ్ స్టేషన్లను మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు అనిరుధ్ రెడ్డి కృతజతలు తెలిపారు.

# పర్యావరణంతోనే ఆరోగ్యం... ఆరోగ్యమే మహాభాగ్యం

## - సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మెజర్ న్యూస్ :** పర్యావరణం తోనే ఆరోగ్యమే మహాభాగ్యం అని నారాయణపేట లీగల్ సర్వీసెస్ సంస్థ సీనియర్ సివిల్ జడ్జి వింద్యానాయక్ అన్నారు.గురువారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ సంస్థ నారాయణపేట టౌన్ సఖిసెంటర్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ వింధ్య నాయక్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ ఆరోగ్యమే మహాభాగ్యంఅని మెరుగైన జీవితం కోసం ఆరోగ్యంగా ఉండడం తప్పనిసరి అన్నారు, కాలుష్యాన్ని తగ్గించాలంటే సోలార్ పవర్ ఉత్పత్తి పెంచుకోవాలి. ఇళ్లలో లెడ్ లైట్ల వాడకం పెరగాలి. ప్లాస్టిక్ రీసైక్లింగ్ పక్కాగా అమలవ్వాలి. అడవుల్ని పెంచాలి. చెట్లను నరికేవాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. భారీ చెట్లను తొలగించాల్సి వస్తే.. వాటిని మరో చోట నాటాలి. వ్యవసా యంలో సంప్రదాయ సేంద్రియ వ్యవసా య పద్ధతుల్ని జోరుగా అమలు చెయ్యాలనీ అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచాలి. ఇవన్నీ మనకు తెలిసినవే వీటి అమలే సరిగా జరగట్లేదనీ అదే సమస్యవుతోందనీ అన్నారు. భూమి మన ఇల్లు. దీన్ని పరిశుభ్రంగా, పచ్చగా ఉంచుదాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ ప్రకృతిని కాపాదుకుందాం అన్నారు. తదుపరి సఖి సెంటర్ ఆవరణలో న్యాయమూర్తి, ఫారెస్ట్ ఆఫీసర్ ప్రసాద్ ,సీనియర్ న్యాయవాది నందు నామాజీ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్స్ లక్ష్మీపతి గౌడ్ , నాగేశ్వరి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపత య్య, శి టీం,భరోసా సెంటర్ పారా లీగల్ వాలంటీర్లూ తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి నుండి పాన్‌గల్ వెళ్లే రోడ్డు విస్తరణ పనులు త్వరగా ప్రారంభించాలీ

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం నుండి వెళ్లే పాన్గల్ పెబ్బేర్ రోడ్డు విస్తరణ పనులు త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్లో రోడ్డు విస్తరణ పనులపై సమీక్ష నిర్వహించారు. పానగల్ రోడ్డు కు సంబంధించి మొత్తము ఎంత మంది స్థలాలు కోల్పోతున్నారు, వారికి ఇప్పటి వరకు అందజేసిన సహకారం పై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పానగల్ రోడ్డు విస్తరణకు సంబంధించి 63 మంది స్థలాలు కొంత వరకు కోల్పోతున్నారని అందులో ఇప్పటికే 22 మందికి రెండు పడకల ఇళ్లు కేటాయించినట్లు మున్సిపల్ కమిషనర్ వివరించారు. కొత్తగా మరో 18 మంది డబుల్ బెడ్ రూమ్ అడుగుచున్నారని, 24 మంది ప్లాట్ అడుగుచున్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇందులో 8 మందికి పూర్తిగా స్థలం కోల్పోతున్న వారు ఉన్నట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ కొంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, లేదా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని, మిగిలిన వారికి టి.డి.ఆర్. బాండ్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. పెబ్బేరు రోడ్డు పై మాట్లాడుతూ 80 ఫీట్ల రోడ్డుకు కొలతలు తీసుకోవాలని, స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండవ దఫా నోటీసులు జారి చేసి పనులు త్వరగా ప్రారంభించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎ. ఈ పావని, ఇతర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
6 జూన్ 2025

## పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల్ మేజర్ న్యూస్:** జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ సకాలంలో పూర్తి చేయాలని అన్నారు.రైతులు పంట సాగు ప్రారంభించే ముందే భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. వచ్చే రెండు వారాల్లోగా ఫీల్డ్ సర్వే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.భూసేకరణ ప్రక్రియకు సంబంధించిన పురోగతిని ప్రతి వారం నివేదిక సమర్పించాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ఇప్పటికే అవార్డుల దశకు చేరుకున్న వాటిని వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించారు. రైతులను ఒప్పించి భూసేకరణ ప్రక్రియను నిర్ధిష్ట గడువులో పూర్తి చేయాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు.సర్వే చేసేందుకు సర్వే ల్యాండ్, ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్ఈ రహీముద్దీన్, అధికారులు పాల్గొన్నారు.

## ఆపరేషాన్ గోమాత ఆధ్వర్యంలో విహెచ్ పి నిరసన



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** "ఆపరేషన్ గోమాత"లో భాగంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ జిల్లా వారి ఆధ్వర్యంలో నిరాసన కార్యక్రమం జరిగినది. తెలంగాణ ప్రభుత్వం గోరక్ష చట్టాలు అమలు పరచడంలో విఫలమైనందుకు నిరసనగా, గోవులపై ,గో రక్షకులపై, జరుగుతున్న దాడులకు నిరాశనంగా, చట్ట విరుద్ధంగా నిర్వహిస్తున్న గోవదశాలలను వెంటనే సీజ్ చేయాలని, ప్రతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం వారి ఆధ్వర్యంలోనే గోశాలలు నిర్వహించి గోవులను రక్షించాలని, అనుమతి ఉన్న గోశాలలకు వెంటనే నిధులను విడుదల చేయాలని, హిందువులకు పవిత్రమైన గోమాతను కాపాడాలని, జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది, నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి కన్నా శివకుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రవీణ్ కదుదాస్ , అధ్యక్షుడు మురళి బట్టడ్ , ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి, నర్సప్ప, జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ వడ్ల శ్రావణ్ , గోరక్షక ప్రముఖ అనిల్, రవి , ఆకాష్, విజయ్, నరసింహ, సందీప్, హిందూ బంధువులు బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు - తాహసిల్దార్ మల్లారెడ్డి




**నర్వ మేజర్ న్యూస్:** భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక తహసిల్దార్ మల్లారెడ్డి అన్నారు.మండలంలో గురువారం ఉందేకోడ్ రైతువేధికలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో పలువురు రైతుల నుంచి భూ సమస్యలు.పాస్ బుక్కు సమస్యలు. రీ సర్వే. ముటేషన్ కు సంబంధించిన16 దరఖాస్తు వచ్చినప్పుడు తాసిల్దార్ మల్లారెడ్డి తెలిపారు తదితర అంశాలపై పలువురు రైతులు నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో తాసిల్దార్ మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.రైతులు సందేహాలను సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు.సలహాలను చేసారు.డాక్యుమెంట్లు లేనివారు మరియు పూర్వం తప్పులు పడిన వాటికి సంబంధించినవి సరైన డాక్యుమెంట్లు జతపరచి సరిచేసు కోవాలిని తెలిపారు.రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తొందరగా పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులు ఉపయోగించుకొని పట్టాదారు.భూ సమస్యలు పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, ఆర్ ఐ ఆశా మేడం,జూనియర్ అసిస్టెంట్ బాలరాజు. శివానంద, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ యూత్ నర్వ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, పసుల ఆంజనేయులు, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి : అచ్చంపేట ఆర్డీవో మాధవి



**లింగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని వచ్చిన భూభారతి తో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అచ్చంపేట ఆర్టీవో మాధవి అన్నారు. గురువారం మండల పరిధిలోని బాకారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన భూభారతి చట్టాన్ని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుం దన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు రైతులు సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని సూచించారు.మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్డిఓ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాండు నాయక్, ఆర్ ఐ అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి అచ్చంపేట ఆర్డీవో మాధవి



**లింగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని వచ్చిన భూభారతి తో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అచ్చంపేట ఆర్టీవో మాధవి అన్నారు. గురువారం మండల పరిధిలోని బాకారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన భూభారతి చట్టాన్ని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు రైతులు సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్‌ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని సూచించారు. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్డిఓ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాండు నాయక్, ఆర్ ఐ అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆవైలబుల్ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అవైలబుల్ పాఠశాలలో2025-26 విద్య సంవత్సరమునకు నారాయణపేట్ జిల్లాకు చెందిన గిరిజన బాల, బాలికల నుండి బెస్ట్ 3, 5, 8వ తరగతులలో చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలనీ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో మొత్తము 8 సీట్లు మాత్రమే ఉన్నాయని పై తరగతుల ప్రవేశములకు దరఖాస్తులు కోరబడుచున్నవని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తల్లిదండ్రుల సంవత్సరాదయము గ్రామీణ ప్రాంతాలలో లక్షా 50,వెలు,పట్టణ ప్రాంతం వారికి 2 లక్షలు మించరాదనీ తెలిపారు.దరఖాస్తు ఫారములు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మహబూబ్ నగర్ కార్యాలయములో ఈ నెల9 నుండి 13 వరకు ఉచితముగా లభించుననీ తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, మహబూబ్ నగర్ కార్యాలయములో ఈ నెల 17 సాయంత్రము 5:00 గంటలలోగా సమర్పించి, రశీదు తీసుకోవాలని తెలిపారు.

## పంట మార్పిడులతో భూసారాన్ని కాపాడుకోవాలి - కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రజ్ఞులు అనిత



**అమరచింత, మేజర్ న్యూస్:** రైతులు పంట మార్పిడిలను చేసినట్లయితే భూసారాన్ని కాపాడుకుంటామని మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రజ్ఞురాలు డాక్టర్ అనిత తెలిపారు. గురువారం అమరచింత మండల పరిధిలోని నందిమల్ల, మస్తిపూర్ గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థ నుండి డాక్టర్ సురేష్, ఆది ప్రసాద్, శాస్త్రజ్ఞులు రాజేందర్ రెడ్డి, అనిత, పశు వైద్య శాఖ డాక్టర్ రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిత మాట్లాడుతూ రైతులు ప్రతి సీజన్లో వరి పంట వేయకుండా పంట మార్పిడి చేయడం ద్వారా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడి సాధించి లాభాలు పొందవచ్చునని రైతులకు సూచించారు. వ్యవసాయంతోపాటు పాటి పరిశ్రమ, పశు పోషణ, కోళ్ల పెంపకం చేపట్టినట్లయితే రైతుకు అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఈమె అన్నారు. అదేవిధంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చెరుకు పంట సాగులో ఉండే లాభాల గురించి రైతులకు వివరించారు. రైతులు ఒకే పంట పై ఆధారపడకుండా నూనె గింజల పంటలను సాగు చేసినట్లయితే రైతులకు అధిక లాభాలు వస్తావని డాక్టర్ ఆది ప్రసాద్ రైతులకు సూచించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శాస్త్రజ్ఞులు మొక్కలను నాటారు. పంట పొలాలలో క్రిమిసంహారక మందుల డబ్బాలను, ప్లాస్టిక్ కవర్లను, ఎరువుల సంచులను పంట పొలాలలో లేకుండా దూరంగా ఉంచాలని, అదేవిధంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవింద్, మండల విస్తరణాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి - లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు .రాజు మాట్లాడుతూ ,మహబూబ్నగర్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ మహబూబ్నగర్ జిల్లా డీఈవో కార్యాలయంలో సూపర్డెంట్ శంభు ప్రసాద్ కు వినతి పత్రం ఇచ్చారు.అనంతరం జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులు లేక విద్యా సంవత్సరం ప్రారంభం లో వెలవెలబోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .పాఠశాల ప్రారంభానికి ముందుగానే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు .పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తరగతి గదులను శుభ్రం చేయించాలని విద్యుత్ సౌకర్యా0 కల్పించాలని డిమాండ్ చేశారు .టాయిలెట్స్ మరమ్మతులను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దయచేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శ్రీను. రాజేష్. ధర్మతేజ. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఓ మెంబర్ పి.రాజేష్ ఆధ్వర్యంలో చిట్టెం అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా ప్రాంగణంలోని అనాధాశ్రమంలో ఆర్టీవో బోర్డ్ సభ్యులు పోషల్ రాజేష్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చిట్టెం అభిజయ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమంలోచిన్నారులకు నోట్ పుస్తకాలు పండ్లు పంపిణి చేశారు అదేవిదంగా వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సలీం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు మాజీ కౌన్స్ లర్ ఆలనూరు వినోద్ పేరపళ్ళ శంకర్ అన్వార్ సునీల్ జనార్ధన్ సుతారి సత్తిరెడ్డి బుర్ర బసప్ప యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంటి కల సాకారం



**జడ్చర్ల మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా పేదల స్వంత ఇంటి కలను సాకారం చేస్తుందనీ 6వార్డు కౌన్సిలర్ సుంకసారి రమేష్ అన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాలతో, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి సూచనల మేరకు 6వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు ఇంటి నిర్మాణానికి మార్కింగ్ చేశారు. వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బత్తుల లక్ష్మయ్య, బాలరాజ్, వార్డ్ ఆఫీసర్ వైష్ణవి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగులో రసాయనాలు తగ్గించాలి : శాస్త్ర వేత్తలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పంటల సాగు లో రైతులు రసాయనాల వాడకం తగ్గించాలి వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు.గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం లో భాగంగా నారాయణ పేట మండలం లోని ఎక్లస్పూర్ గ్రామం లో రైతు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్ర మం లో వ్యవసాయ పాలిటెక్నిక్ శాస్త్రవేత్త డా. జె డి సరిత, మాట్లాడుతూ రైతులు వ్యవసాయం లో రసాయణాల వినియోగం తగ్గించుకోవాలని సూచించా రు. వాటి స్థానం లో పచ్చిరొట్ట మరియు వానపముల ఎరువు, జీవన ఎరువులు వాడాలని సూచించారు. పప్పు జాతి పంటల తో పంట మార్పిడి చేయడం ద్వారా అధిక ఆదాయం తో పాటు భూసారం పెంచుకోవచ్చు అని తెలియచేసారు. రైతులు రషీదు లను భద్రపరచు కోవడం ద్వారా కష్ట కాలం లో నష్ట పరిహారం పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమం లో నారాయణ పేట ఎం ఎ ఓ. బాల దినకర్, ఏవో, బి. రాజేష్, రైతులు హాజరయ్యారు.

## జింకల వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల



**గద్వాల మేజర్ న్యూస్:** ఇటిక్యాల మండలం, పెద్దదిన్నె గ్రామాలలో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో జింకల పల్లె గ్రామం, ఎర్రవల్లి మండలం, జింకల సవరన్న మనుమరాలు, జింకల నరసింహుల కుమార్తె పూజిత శివకుమార్ ల వివాహ వేడుకల్లో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు సతీమణి మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల దంపతులు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాంపల్లి భరత్ సింహారెడ్డి, శ్రీరాములు, శ్రీనివాసులు, గోపి, గడ్డం నరసింహులు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



**వంగూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు వ ం డ ్ ల ం ల ో కొ న సా గు తు న్నా యి. గురువారం మండల పరిధిలోని ఉమ్మాపూర్ గ్రామంలో తాసిల్దార్ అన్నారం గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరిగింది. భూ సమస్యలున్న రైతులు దరఖాస్తులను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అన్నారు. ఈనెల 16వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులందరూ ఇట్టిఅవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ ఆర్ ఐ లు వసీం సుధా రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉన్నది ప్రజా పాలన కాదు... ఎగవేతల పాలన - బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేటజిల్లా ప్రతినిధిమేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి ప్రజాపాలన అంటూ ఎగవేతల పాలన సాగిస్తున్నారని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు.ఎన్నికల్లో అనేక హామీలిచ్చి రైతులను కాంగ్రెస్‌ప్రభుత్వం నట్టేట ముంచిందని విమర్శించారు.రైతులకు2 లక్షల వరకు రుణమాఫి చేస్తామని ఆశ చూపి ఎన్నో కొర్రీలు పెట్టీ నేటి వరకు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫి చేయలేదని అన్నారు.అలాగే పంట పెట్టుబడికి రైతు భరోసా కింద ఎకరాకు 15 వెలు ఇస్తామని చెప్పి ఒక ఏడాది రైతు భరోసా ఎగ్గొట్టి ఇప్పుడు ఎకరాకు 12 వేలు మాత్రమే ఇస్తామని చావు కబురు చల్లగా చెప్పి దానిని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ఎగవేసిందన్నారు. అలాగే 4 వెలు పించన్ ఇస్తామని, మహిళలకు 2500 ఆర్థిక సహాయం చేస్తామని, నిరుద్యోగ బృతి ఇస్తామని, కళ్యాణ లక్ష్మి కింద తోలం బంగారం ఇస్తామని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అన్నింటినీ ఎగవేసిందని విమర్శించారు.ఈ ఎగవేత కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి ప్రజలు సిద్దం కావాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాటం చెప్పాలని పిలుపనిచ్చారు.

## ఘనంగా చిట్టెం మాధవ రెడ్డి ,అభిజయ్ జన్మదిన వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (ధన్వడ) :** ధన్వాడ మండల కేంద్రంలోరాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి సోదరుడు చిట్టెం అభిజయ్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు,అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు. చిట్టెం మాధవరెడ్డి ఇంటిదగ్గర పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేయించారు కార్యకర్తలు. తమ అభిమాన నాయకుల జన్మదినం ఒకటే రోజు కావడంతో కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరై వారికి శాలువాలతో పూలదండలతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి డైరెక్టర్ శరణప్ప కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షు లు కోట్ల మధుసూదన్ రెడ్డి. కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా చిట్టెం మాధవరెడ్డి జన్మదిన వేడుకలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి ,ఎం మ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు దామోదర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.అభిజయ్ రెడ్డి ఎమ్మెల్యే తోడ్పాటుగా ఉంటూ ఎల్లపుడు ప్రజలకు, నాయకులకు,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నారని తెలిపారు.అలాగే పి ఏ మాధవ్ రెడ్డి ప్రజలకు ఏం అవసరం 24 గంటలు అందుబాటులో ఉంటూ ఏ సహాయం ఉన్నా చేస్తున్నారని గుర్తు చేశారు.వీరి వెంట ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు గౌని సమరసింహ రెడ్డి,బాల చందర్,కురుమూర్తి, సురేష్ రెడ్డి,నవీన్, ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఖానాపూర్ లో రెవెన్యూ సదస్సు

**బిజినాపల్లి మేజర్ న్యూస్:** నేడు ఖానాపూర్ లో రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ తాసిల్దార్ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఉదయము 10 గంటలకు రైతు వేదిక వద్ద రెవిన్యూ సదస్సుఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు ఏమైనా సమస్యలు ఉంటే లిఖితపూర్వకంగా దరఖాస్తులు చేసుకోవాలని అట్టి దరఖాస్తులను పరిశీలించి రైతుల సమస్యలను తీర్చడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఖానాపూర్ గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి నూనె గింజల విత్తనాలు కెవికే మదనపురం సైంటిస్ట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి




**సర్వ మేజర్ న్యూస్:** వికసిత్ కిసాన్ సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నర్వ మండల కేంద్రంలోని పాతర్చెడ్ గ్రామంలో ఏవో అకిలా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఐ సి ఏ ఆర్, ఐ ఐ ఓ ఆర్, ఆర్ డి ప్రసాద్, సురేష్, కె వి కె మదనపురం సైంటిస్ట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, పాతర్చెడు రైతు వేదికలో రైతులకు నూనె గింజల పంటల యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించడం జరిగింది. రైతులకు సంపూర్ణ ఆరోగ్యానికి నూనె గింజలు ఎంతో అవసరం అని అన్నారు. అనంతరం రైతులకు ఆముదం లో వచ్చిన కొత్త టెక్నాలజీ గురించి తెలియజేశారు. రైతులకు %×జ౧%–5 అనే ఆముదం విత్తనాలను రైతులకు అందజేశారు. రైతులు ఎప్పుడూ ఒకే పంట కాకుండా పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడులు వస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులు వరీ కాకుండా నూనె కు సంబంధించిన పంటలు పండించుకుంటే బాగుంటుందని తెలిపారు.

## సీసీటీవీల ఏర్పాటుకు లక్ష రూపాయల వితరణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల కేంద్రంలో అ ఎ ా ం చ ్ నీ య ్ ం ఘటనలు,దొంగతనాలు ఇతర ప్రమాదాలు జరగకుండా నివారించడానికి మండల కేంద్రంలో నవాబుపేట్ పోలీసుల ఆధ్వర్యంలో సీసీటీవీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.తమ వంతు సహాయంగా నవాబుపేట్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున లక్ష రూపాయలు వితరణ సీసీటీవీల ఏర్పాటుకు గురువారం ఎస్ఐ విక్రమ్ కు అందించడం జరిగింది.అలాగే మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊరుకొండ సుధాకర్ చారి పోలీస్ స్టేషన్ కు 55ఇంచెస్ టీవీ బహుమతిగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మర్చంట్ వెల్ఫేర్ అధ్యక్షులు ఊరుకొండ సుధాకర్ చారి,ఉపాధ్యక్షులు గోపాల్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బాలు,కార్యనిర్వాహక కార్యదర్శి ఇర్షాన్, శ్రీను సెట్,ఇమ్రాన్,ఆలూరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీర నాగమ్మ దేవత ఉత్సవాలు



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ వీరనాగమ్మ దేవత ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా. వీర నాగమ్మ దేవత ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో ఎంతో శోభాయమానంగా అలంకరించారు. సాయంత్రం పుట్ట పూజ కార్యక్రమం. దుడువులయ్య పూజ నిర్వహించారు. బైండ్లవారు శ్రీ వీరనాగమ్మ దేవత కథతో అలరించారూ. నేడు శ్రీ వీర నాగమ్మ దేవత కళ్యాణం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి కథ . కళ్యాణం ,ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి భూభారతి తహసీల్దార్ అద్దంకి సునీత



**చారకొండ: మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారానికి భూభారత చట్టం అని తహసీల్దార్ అద్దంకి సునీత అన్నారు. మండలంలోని తిమ్మాయిపల్లిలో గురువారం రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తహసిల్దార్ అద్దంకి సునీత మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతుల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. భూ సంబంధిత సమస్యలున్న రైతులు రెవెన్యూ సదస్సులో అధికారులకు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సునీత పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనునాయక్, ఎంఆర్పి భరత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు రాజు, వందనమ్మ, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్, శ్రీపతిరావు, నాగర్జున, రమేష్, వెంకటయ్య, రామస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించాటానికే రెవిన్యూ సదస్సులు - కలెక్టర్ విజయేందిర బోయి



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** భూ సమస్యలను పరిష్కరించటానికే రెవిన్యూ సదస్సులను నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం అడ్డాకుల మండలం కాటవరం లో జరుగుతున్న భూ భారతి రెవిన్యూ సదస్సును కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ పరిశీలించి సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి లో సమస్యలు తెలుసుకునేందుకు జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల ద్వారా రైతులు తమ సమస్యను ధరఖాస్తు రూపంలో సమర్పించాలని తదుపరి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సమస్య పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. భూభారతి చట్టం దగఖాస్తులని రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులు కూడా నిర్దేశిత గడువు లోగా పరిష్కారం చేయ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. కాగా రైతులు తమ స్థానిక సమస్యల గురించి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సదస్సులో 43 దరఖాస్తు వచ్చాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. కార్యక్రమం లో తహసీల్దార్ శేఖర్ ,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులను అకాస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అల్వాల్ పాడు గ్రామంలో రేషన్ షాప్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులో స్టాక్ నమోదుకు సంబంధించి రిజిస్టర్,ఈ-పాస్ యంత్రం వినియోగం, బయోమెట్రిక్ విధానం, లబ్ధిదారుల సంఖ్య, బియ్యం నిల్వ,బియ్యం తూకం సరిగ్గా ఉందా లేదా, బియ్యం పంపిణీ సమయంలో లబ్ధిదారులకు ఎలా అందిస్తున్నారని వివరంగా పరిశీలించారు.బియ్యాన్ని స్వయంగా చేతుల్లోకి తీసుకుని నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పకుండా లబ్ధిదార్లకు బియ్యాన్ని పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ షాపుల ద్వారా ఆహార భద్రత కార్డు కలిగిన వారికి జూన్,జూలై, ఆగస్టు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 591 రేషన్ కార్డుల్లో 150 కార్డులకు మూడు నెలల రేషన్ పంపిణీ చేసామని కలెక్టర్ కు డీలర్ తెలిపారు.ప్రతి లబ్ధిదారుడికి బియ్యం పొందిన తర్వాత ప్రింటెడ్ రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణి చేయాలన్నారు.సరుకు పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,డీలర్ శశికళ, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం - మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఒక మార్పు%-% అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు 7వ వార్డులో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమృత్ మిత్ర ట్రీ ప్లాంటేషన్ మొక్కలు నాటారు. అదే విధంగా 4వ వార్డులో డ్రైనేజీలు(డీసెల్టేషన్) పరిశు భ్రత పనులను పరిశీలించారు. డోర్ టు డోర్ తిరిగి తడి చెత్త పొడి చెత్త అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, కౌన్సిలర్ ఉమా శంకర్ గౌడ్, నాయకులు రామ్మోహన్ , నర్సింహులు, వెంకటేష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నరేష్, ఈఈ అశోక్, మెప్మా టౌన్ ప్రెసిడెంట్, ఆర్‌పి, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు ఉపముఖ్యమంత్రి ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రాక

- దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట, జడ్చర్ల నియోజకవర్గం నవాబ్‌పేట మండలంలలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ల నిర్మాణంకు శంకుస్థాపన,పబ్లిక్ మీటింగ్
- మూసాపేటలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లాలో నేడు దేవరకద్ర నియోజకవర్గం మూసా పేట,జడ్చర్ల నియోజకవర్గం నవాబ్ పేట మండలం లలో విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణం కు శంఖు స్థాపన,పబ్లిక్ మీటింగ్ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన,పబ్లిక్ మీటింగ్ కార్యక్రమాల్లో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గురువారం మూసా పేట మండలం లో జిల్లా కలెక్టర్ పర్యటించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేడు ఉదయం 9 గంటలకు ప్రజా భవన్ బేగం పేట,హైద్రాబాద్ నుండి బయలు దేరి మూసా పేట మండలంకు ఉదయం 11 గంటలకు చేరుకుని అధికారులు, అనధికారులను కలుసు కుంటారని,ఉదయం 11.10 గంటల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు 132/33 కె. వి విద్యుత్ సబ్ స్టేషన్,మండలం లో వివిధ గ్రామాల్లో ఏర్పాటు కానున్న ( 12 ) 33/11 కె.వి సబ్ స్టేషన్ లకు మండల కేంద్రం లో శంకు స్థాపన చేస్తారని అన్నారు మధ్యాహ్నాం 12 నుండి 1 గంట వరకు పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారని అన్నారు. తర్వాత 2 గంటలకు మూసాపేట నుండి బయలు దేరి మధ్యాహ్నాం 3 గంటలకు నవాబ్‌పేట మండలంకు చేరుకుంటారని అన్నారు.మధ్యాహ్నాం 3 గంటల నుండి సాయంత్రం 4.15 గంటల వరకు 132/33 కె. వి సబ్ స్టేషన్,మండలంలో వివిధ గ్రామాల్లో ఏర్పాటు కానున్న (16)33/11 కె. వి సబ్ స్టేషన్ లకు మండల కేంద్రంలో శంఖు స్థాపన చేస్తారని,సాయంత్రం 4.15 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని అనంతరం హైద్రాబాద్ బయలు దేరుతారని తెలిపారు. పబ్లిక్ మీటింగ్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు,కుట్టు మిషన్ లు పంపిణీ, విత్తన కిట్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మూసా పేట మండలం లో ఉప ముఖ్యమంత్రి పర్యటన కు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌ల శంఖుస్థాపనకు ఏర్పాట్లు పరిశీలించారు. పబ్లిక్ మీటింగ్ వేదిక,ప్రజలకు త్రాగు నీరు,వైద్య శాఖ ద్వారా హెల్త్ క్యాంప్, అగ్ని మాపక శాఖ ద్వారా అగ్ని మాపక వాహనం,పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎస్.పి.డి.సి.ఎల్ ఎస్. ఈ.రమేష్, తహశీల్దార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధి

- ప్రతిభావంతులకు సన్మానం
- పూలే ఆశయాలను నెరవేరుదాం
- బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి పాటు పడాలని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ అన్నారు. బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం "మహాత్మా జ్యోతిరావు పులే ప్రతిభా అవార్డ్స్ - 2025" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పదవ తరగతి టాపర్లు, ప్రధానోపాధ్యాయులు, విద్యావంతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాజపా రాష్ట్ర కోశాధికారి బి శాంతికుమార్, పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి(పియువిసి), మహబూబ్‌నగర్ జిల్లా విద్యాధికారి (డిఈఓ) హాజరై, ప్రతిభ కలిగిన విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పాటు, వారి విజయంలో భాగస్వాములైన ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పులే వారు నమ్మిన సమానత్వం, విద్య ద్వారా సాధికారత వంటి విలువలను గుర్తు చేస్తూ, సమాజాభివృద్ధికి విద్య ఎంత ప్రధాన హెూదాలో ఉందో గుర్తించాలని వక్తలు కోరారు. నిర్వాహకులు మాట్లాడుతూ, "విద్య ద్వారా శక్తిసంపన్నమైన సమాజం నిర్మించాలి, ఉపాధ్యాయుల కృషిని గుర్తించి గౌరవించడమే కాకుండా, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతిభను గుర్తించేలా మార్గం ఈ కార్యక్రమం" అని తెలియజేశారు.

## ఉమామహేశ్వర రిజర్వాయర్ సర్వే పనులను అడ్డుకున్న రైతులు

- పోలీస్ పహారా మధ్య కొనసాగిన సర్వే పనులు



**లింగాల (బల్మూర్), మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమామహేశ్వర రిజర్వాయర్ సర్వే పనులను రైతులు అడ్డుకోవడంతో బల్మూర్ మండలపరిధిలోని అనంతవరం గ్రామంలో ఉద్రిక్త వాతావరం నెలకొంది. గురువారం ఉమామహేశ్వర రిజర్వాయర్ సర్వే పనులు చేయడా నికి ఇరిగేషన్ అధికారులు అనంతవరం శివారులో పనుల కొనసాగిస్తుండగా భూ నిర్వాసితులు అడ్డు తగిలారు. తమను అడ్డుకోవడం తగదని అధికారులు చెప్పిన భూ నిర్వాసితులు సర్వే పనులు నిలిపివేయాలని అన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు పనులు కొనసాగించేది లేదని చెప్పడంతో అధికా రులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అచ్చంపేట డి.ఎస్.పి శ్రీనివాసులు పర్యవేక్షణలో పోలీసులు భూ నిర్వాసితులను పక్కకు పంపించి సర్వే పనుల ను చేపట్టారు. భయభ్రాంతుల మధ్యసర్వేపనులనుఅధికారులు కొనసాగించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350